క్లుప్తంగా

చాగంటివారిపాలెంలో ఫ్యామిలీ డాక్టర్



చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు జయకృష్ణ పాల్గొని 227 మందికి వైద్యసేవలందించారు. 35 మందికి సాధారణ పరీక్షలు, 92 మందికి బీపీ, 90 మందికి షుగర్‌పరీక్షలు, గర్భిణులకు, బాలింతలకు అవసరమైన వ్యాక్సిన్‌లు అందించారు. అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారి గృహాలకు వెళ్లి అవసరమైన వైద్యసేవలను అందించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రవల్య, ఎంపీహెచ్‌ఏ కరిముల్లా, డీఈఓ రవితేజ, ఏఎన్‌ఎంలు వెంకటరత్నం, నూర్జహాన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఐటీ కాన్పూర్‌కు 75త్యాళ్ళూరు హైస్కూల్ పీజీటీలు



పెదకూరపాడు: మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పీజీటీలుగా పనిచేస్తున్న ఎస్.కె.బాజీ ఖాన్, బి.వెంకటరమణ ఐఐటీ కాన్పూర్ నిర్వహిస్తున్న సతీ కార్యక్రమంలో ఐఐటీ, నీట్, జెఈఈ మెటీరియల్, వీడియోలకు తెలుగు అనువాదకులుగా ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పదకొండు మంది ఎంపిక కాగా అందులో 75త్యాళ్ళూరు నుంచి వీరు ఎంపిక కావడం విశేషమన్నారు. అత్యుత్తమ ప్రతిభతోఎంపికైన ఉపాధ్యాయులను, పీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

భావితరాల బంగారు భవిష్యత్తుకు సీఎం జగన్ కృషి



అమరావతి: రేపటి తరం బాగుండాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థులకు ఎన్నో పథకాలు అమలుచేస్తున్నారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. గురువారం స్థానిక రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో అమరావతి, పెదకూరపాడు మండలాల 8వతరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి శివబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరావతి మండలంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 388 మంది, పెదకూరపాడు మండలానికి చెందిన 241 మందికి ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలు బాగుండాలన్న గొప్ప లక్ష్యంతో సీఎం జగన్ ఎన్నో మంచి పనులు చేస్తున్నారన్నారు. గతంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలల్లో ఇప్పుడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అమరావతి, పెదకూరపాడు ఎంపీపీలు మేకల హనుమంతరావు, బెల్లంకొండ మీరయ్య, జెడ్పీటీసీ కరుణ కుమారి, క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జ్వాలాలక్ష్మీనర సింహారావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, అమరావతి సర్పంచ్ రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు అలా లక్ష్మీనారాయణ, మాదాసు రాంబాబు పాల్గొన్నారు.

పిచ్చి కుక్క కరచి వ్యక్తి మృతి



కారెంపూడి: పిచ్చి కుక్క కరిస్తే యాంటీరేబిస్ వ్యాక్సిన్ చేయించుకుని తగ్గిపోతుందని మిన్న కున్న వ్యక్తి 15 రోజుల తర్వాత మృత్యువాత పడిన ఘటన కారెంపూడి గనిగుంతల కాలనీలో చోటుచేసుకుంది. రిక్షా కార్మికుడు దాసరి కొండ గత 15 రోజుల క్రితం గేదెను తోలుకురావడానికి పొలం వెళ్లాడు. కంప చెట్లో నుంచి వచ్చిన పిచ్చి కుక్క కొండ ముఖం, చేతులపై కరిచింది. దీంతో కారెంపూడిలో మూడు డోసులు యాంటీరేబిస్ వ్యాక్సిన్ వేయించుకున్నాడు. బుధవారం సాయంత్రం వరకు అందరితో మాట్లాడుతున్న ఆయన రాత్రి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో నరసరావుపేటలోని ప్రైవేటు హాస్పటల్‌కు అక్కడ నుంచి జీజీహెచ్‌కు అక్కడ నుంచి మరో ప్రైవేటు హాస్పటల్‌కు తరలించినా ఫలితం దక్కలేదు. గురువారం రాత్రి కొండ (48) ప్రాణాలు విడిచాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు న్నారు.



గణపవరం పంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న మండల అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ



పాపాయపాలెం జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి, నాయకులు



దేచవరం గ్రామంలో 51 కేజీల భారీ కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, నాయకులు



ముప్పాళ్ళలో కేక్‌ను కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాష్ట్రానికి సీఎం జగన్ నాయకత్వం ఎంతో అవసరం

బెల్లంకొండ: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి కేక్ కట్ చేశారు. సీఎం జగన్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి జగన్ నాయకత్వం ఎంతో అవసరమని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని పాపాయపాలెంలోని జెడ్పీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. సాయంత్రం మండలంలోని నందిరాజుపాలెం, చంద్రాజుపాలెం, పాపాయపాలెం, బెల్లంకొండ, మన్నెసుల్తాన్‌పాలెం, వెంకటాయపాలెం, వన్నాయపాలెం, నాగిరెడ్డిపాలెం, గ్రామాలలో పార్టీ నాయకులు జన్మదిన వేడుకలతో పాటుగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. అన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే నంబూరు తనయుడు కళ్యాణ్‌చక్రవర్తి, ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాలలో పార్టీ మండల అధ్యక్షుడు ఒర్సు సాంబశివరావు, జెడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, సాయిరెడ్డి, ప్రసాదరెడ్డి, వైస్ ఎంపీపీలు మరియదాసు, అహ్మద్ పాషా, భద్రయ్య, అన్నపరెడ్డి, జాన్‌పీరా, షేక్‌దరియా, మౌలాలి, బడేబచ్చా, ప్రతాపరెడ్డి, శేషిరెడ్డి, రామిరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



బెల్లంకొండలో సీఎం జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి, నాయకులు

నకరికల్లులో..

నకరికల్లు: సంక్షేమ పథకాల సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని దేచవరం గ్రామంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 51 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ భవనం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు దొండేటి కోటిరెడ్డి, ఉప సర్పంచ్ భవనం రమణారెడ్డి, ఏరువ శివారెడ్డి, పలువురు నాయకులు, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడులను పురస్కరించుకుని నకరికల్లు, దేచవరం, నర్సింగపాడు, గుండ్లపల్లి, తదితర గ్రామాలలో భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

బుధవారం రాత్రి..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఏపీ డిజిటల్ కార్పొరేషన్ డైరెక్టర్ వనిపెంట వీరారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కుంకలగుంట గ్రామంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జగనన్న యువత పాల్గొన్నారు.

పలు చోట్ల ఉత్సాహంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

ముప్పాళ్ళలో...

ముప్పాళ్ళ: మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముప్పాళ్ళలోని ముస్లిం కాలనీలో జెండాచెట్టు వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు జన్మదిన కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శిరిగిరి గోపాలరావు, గ్రామకన్వీనర్ జానీబాషా, గ్రామ సర్పంచ్ సతీష్, పార్టీ నాయకులు ఎస్.కె.ఖాశిం, హుస్సేన్, కో ఆప్షన్ సభ్యుడు అజ్గర్‌వలి, బాలిరెడ్డి, జానకిరెడ్డిలు పాల్గొన్నారు. చాగంటివారిపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షులు అన్నపురెడ్డి సాయిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పీలా లక్ష్మణ్, చక్కెర లక్ష్మిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ మధిర రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. నార్నెపాడులో వైఎస్సార్‌సీపీ నాయకులు కనుమూరి బాబు, కృష్ణారెడ్డి, అప్పయ్య, జక్కిరెడ్డిలు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఇరుకుపాలెం ఇంటూరి వీరయ్య ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

రాజుపాలెంలో...

రాజుపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ప్రతీ గ్రామంలోను ఘనంగా గురువారం నిర్వహించారు. గణపవరంలోని పంచాయతీ కార్యాలయం వద్ద మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ రాజేశ్వరిచంద్రమౌళిలు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాజుపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో సర్పంచ్ పులిబండ్ల అశోక్, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణలు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంచులవారిపాలెం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ అంచుల రామాంజనేయులు, వైస్ ఎంపీపీ సూరమ్మనాగేశ్వరరావు, అనుపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ వెంకటసుబ్బమ్మశ్రీనివాసరెడ్డిలు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ప్రతీ గ్రామంలో సచివాలయాల వద్ద సర్పంచ్‌లు, సిబ్బంది కేక్‌లను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బొలమాల నాగమల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ బుల్లిబాబు, ఎంపీటీసీ మంచు నందనం, వైఎస్సార్‌సీపీ నాయకులు మర్రి జయభారత్‌రెడ్డి, సీహెచ్ బాలిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతో లక్షల కుటుంబాల్లో వెలుగులు

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- సత్తెనపల్లిలో అంబరాన్నంటిన జగనన్న జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలతో లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో గురువారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే స్టార్ డయగ్నోస్టిక్స్ ఏర్పాటు చేసిన 51 కేజీల కేకును కట్ చేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద అన్నసంతర్పణ నిర్వహించారు. కలాం చేయూత ఆధ్వర్యంలో ఇరువురు పేదలకు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. రక్తదానం చేసిన వారిని ప్రోత్సహిస్తూ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా చేశారన్నారు. మళ్లీ వైఎస్ జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని సంక్షేమ పాలనను మరింత వేగవంతం చేస్తారన్నారు. ముందుగా పట్టణంలోని పేదలకు తోపుడు బండ్లను అందించారు. పేదలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని, భరోసాను కల్పించేలా కలాం పేరుతో చేయూతను అందిస్తున్న వెలుగురి శరత్ సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మంత్రి అంబటి రాంబాబును వెలుగూరి శరత్, నాయకులు సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీ, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరావు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుక జైపాల్, దూళిపాళ్ల ది ఆంధ్ర బ్యాంక్ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివన్నారాయణ, పార్టీ నాయకులు హరి, జానీ, పాల్, నాగేశ్వరరావు, వెంకట్రావు, బ్రహ్మరెడ్డి, రవి కుమార్, ముక్తార్, స్వాతి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



కలాంచేయూతలో తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



రక్తదానం చేసిన వికలాంగుడికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

వాల్మీకి నగర్ లో...

పట్టణంలోని వాల్మీకినగర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ఎద్దులదొడ్డి కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఎద్దులదొడ్డి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

మండలంలో...

సత్తెనపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్‌బీ, జెడ్పీటీసీ సంకటి నాగేశ్వరమ్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, పాకాలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నందిగం యల్లమంద, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ

ఊటుకూరు(క్రోసూరు): మండలంలోని ఊటుకూరులో మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గురువారం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఊటుకూరు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో 76 మంది రైతులకు సంబంధించిన 250 ఎకరాలకు సరిపడా శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు 80 శాతం సబ్సిడీ ఇస్తుందని ఆయన తెలిపారు. శనగ ఓపీ/11 రకం ఖరీదు రూ.8,100 కాగా రాయితీ పోను రైతుల వాటా కేవలం రూ.1,620గా ఉందని అన్నారు. క్రోసూరు మండలంలో 100 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ హనుమంతరావు, ఎంపీపీ పి.కోటయ్య, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

నకరికల్లులో శనగ విత్తనాలు పంపిణీ

నకరికల్లు: రాయతీపై ఇచ్చే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి తెలిపారు. మండలంలోని దేచవరం, రూపెనగుంట్లలో 80శాతం రాయతీపై విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9,500 క్వింటాళ్లు జేజీ11 రకం, 500 క్వింటాళ్ల కేఏకే2 రకం శనగ విత్తనాలను అలాగే 100 క్వింటాళ్ల మినుము, 100 క్వింటాళ్ల పెసర, 80 క్వింటాళ్లు నువ్వుల విత్తనాలు 80శాతం రాయితీపై రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. రైతులు ఈ క్రాపులో పంట నమోదు తప్పనిసరిగా చేయించాలని అన్నారు. శుక్రవారం లోపు పంట నష్టపోయిన రైతుల జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా ఎన్యుమరేషన్ బృందాలకు అందజేయాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు మాట్లాడుతూ మండలంలోని కుంకలగుంట, చల్లగుండ్ల, చీమలమర్రి, దేచవరం, కండ్లకుంట, చేజర్ల, రూపెనగుంట్ల గ్రామాలలోని ఆర్బీకేల ద్వారా శనగ విత్తనాలను రాయతీపై పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేచవరం ఉప సర్పంచ్ బి.రమణారెడ్డి, రూపెనగుంట్ల సర్పంచ్ టి.వెంకట్రావు, వ్యవసాయ సహాయకులు కె.రవిబాబు, కె.హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు అర్థం చెప్పిన నాయకుడు సీఎం జగన్

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: పేదల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తెచ్చి ప్రజాపాలనకు సరైన అర్థం చెప్పిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్‌లో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలాగపూర్, మండల పార్టీ అధ్యక్షుడు వెలది అప్పారావు, వైస్‌ఎంపీపీ విప్పల వెంకట్రామిరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిల్కా పెద్దబాబు, సర్పంచ్ మల్లా చందమామ, డాక్టర్ షరీఫ్, మేదర రోశయ్య, పట్టీల శ్రీనివాసరావు, ముస్తఫా, పీసపాడు సర్పంచ్ రాజు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను పతాకస్థాయికి చేర్చిన ఘనత సీఎం జగన్‌దే..

ఏడు దశాబ్దాల భారతదేశ చరిత్రలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చి భావితరాలకు బంగారు బాట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనని నంబూరు శంకరరావు అన్నారు. గురువారం క్రోసూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత ట్యాబులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. క్రోసూరు, బెల్లంకొండ, అచ్చంపేట మండలాలకు చెందిన 2,199 మంది విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఏకుల ప్రసాదరావు, గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, మండలంలోని నాలుగు పాఠశాలల హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతవరంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో

అనంతవరం(క్రోసూరు) : మండలంలోని అనంతవరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నంబూరు మత పెద్దలతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం సహృదయ ఫౌండేషన్ అధ్యక్షుడు పట్టీల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.



కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



గుంటూరు ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతిలో ..

అమరావతి: స్థానిక రాజీవ్ కాలనీ తెలుగు బాప్టిస్ట్ చర్చి వద్ద గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ సీఎం జగన్ సహకారంతోనే నియోకజవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అలా లక్ష్మీనారాయణ, కె.శ్యామ్, రోసిబాబు, మన్సూర్, రమేష్ శంకర్ ఫాదర్ ప్రకాష్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలలో ప్రార్థనలు

ఈ సందర్భంగా తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ వేడులకలో ఫాదర్ ప్రభుదాస్ సెమీక్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న క్రిస్టియన్ సోదరసోదరీమణులకు ఎమ్మెల్యే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జననేత, ప్రియతమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అమరావతి, పెదకూరపాడు ఎంపీపీలు హనుమంతరావు, మీరయ్యలు కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెదకూరపాడులో...

పెదకూరపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యే నంబూరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట: రాష్ట్రానికి మేలు చేసే వైఎస్ జగన్ లాంటి వ్యక్తి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా అచ్చంపేట చౌత్రా సెంటర్‌లో అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేసారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాపరెడ్డి, ఎంపీపీ రజనీ కృష్ణనాయక్, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, సర్పంచ్ కంభాలవీరబాబు, ఉపసర్పంచ్ షేక్ జానీ, వైస్ ఎంపీపీ గంగసానిబాబు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- జీసీడీవో రేవతి
- సత్తెనపల్లి కేజీబీవీలో ట్యాబుల పంపిణీ

సత్తెనపల్లి: విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని జీసీడీవో రేవతి అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సైతం డిజిటల్ విధానంలో విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. అనంతరం విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో-1 ఏ శ్రీనివాసరావు, ఎంఈవో-2 ఏ రాఘవేంద్రరావు, మంత్రి అంబటి రాంబాబు పర్సనల్ సెక్రటరీ వీరాస్వామి, ప్రిన్సిపల్ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.



22 నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ముప్పాళ్ళ: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లోను ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పీ పుట్టారెడ్డి గురువారం తెలిపారు. 22న కుందురువారిపాలెం, గోళ్ళపాడు, 23న ముప్పాళ్ళ, లంకెలకూరపాడు, 24న నార్నెపాడు, పలుదేవర్లపాడు, 25న బొల్లవరం, చాగంటివారిపాలెం, 26న దమ్మాలపాడు, తురకపాలెం, 27న మాదల, రుద్రవరం, 28న తొండపి, ఇరుకుపాలెం గ్రామాల్లో జరుగుతాయన్నారు. గ్రామ స్థాయి కమిటీ చైర్మన్‌గా సర్పంచ్, నోడల్ అధికారిగా పంచాయతీ కార్యదర్శి వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.